www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)
## SUMMATIVE ASSESSMENT – III
## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER
## PAPER – II (TELUGU VERSION)

| సమయం: 2 గం.45 ని. | పార్టు A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచన: మీకిచ్చిన 2 గంటల 45 నిమిషాల సమయంలో 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి, 2.30 గంటలు జవాబులు రాయడానికి కేటాయించారు.

| సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 30 |
|---|---|---|

### సెక్షన్ – I

సూచన: కింది నాలుగు ప్రశ్నలకు 1 – 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి. $4 \times 1 = 4$

1. రష్యన్ విప్లవం ఆ సమాజంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చింది. వాటిలో రెండింటిని తెలపండి.
2. అమెరికాలోని నల్లజాతీయులు, మైరాపైబీ ఉద్యమాల మధ్య పోలికలు రాయండి.
3. భారతదేశం విదేశీ విధానంలో అలీనోద్యమాన్ని అవలంబిస్తుంది. అలీనోద్యమం అంటే అర్థం ఏమిటి?
4. నిరాహారదీక్ష చేస్తూ మరణించిన పొట్టిశ్రీరాములు కృషిని మీరు ఎలా ప్రశంసిస్తారు?

### సెక్షన్ – II

సూచన: కింది అయిదు ప్రశ్నలకు 4 – 5 వాక్యాల్లో సమాధానాలు రాయండి. $5 \times 2 = 10$

5. ప్రతి రాజ్యాంగానికి కొన్ని మౌలిక సూత్రాలు ఉంటాయి. భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను తెలపండి.
6. కింది గ్రాఫ్‌ను గమనించి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ఆయుధ పోటీ**




1880 – 1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా – హంగేరి, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు (మూలం: టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాస్, లండన్, 1978)


www.eenadupratibha.net

ప్రశ్నలు:

**a)** పై గ్రాఫ్ ఏం తెలియజేస్తుంది?

**b)** 1880 నుంచి 1914 వరకు పరిశీలిస్తే, ప్రతి దశాబ్దానికి ఆయుధాల కోసం చేసే ఖర్చు పెరుగుతూ వచ్చింది. ఎందుకు ఇలా జరిగిందని మీరు అభిప్రాయపడుతున్నారు?

**7.** కింది పటాన్ని పరిశీలించి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ప్రశ్నలు:

**a)** జపాన్ నియంత్రణలోని నాలుగు దేశాల పేర్లు రాయండి.

**b)** జపాన్ నియంత్రణలో లేకుండా, జపాన్‌కు పశ్చిమాన ఉన్న దేశాలను రాయండి.

**8.** కింది పట్టికను చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| కాలపట్టిక | |
|---|---|
| వలసదేశాల స్వాతంత్ర్యం | 1950 |
| పౌరహక్కులు | 1960 |
| వియత్నాం నుంచి అమెరికా వైదొలగడం | 1975 |
| భోపాల్ గ్యాస్ దుర్ఘటన | 1984 |
| సంపూర్ణ మద్యపాన నిషేధం | 1995 |

ప్రశ్నలు:

**a)** 1950 నాటికి స్వాతంత్ర్యం పొందిన దేశాలేవి?

**b)** అమెరికా వియత్నాంపై ఎందుకు దాడి చేసింది?

www.eenadupratibha.net

9. యుద్ధాల పరిణామాలను ప్రజలకు తెలియజేయాలని మీరు అనుకున్నారు. అయితే మీరు తయారుచేసే పోస్టర్‌లో ఏయే అంశాలను పొందుపరుస్తారో తెలపండి.

## సెక్షన్ – III

**సూచనలు: i) కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు 8 – 10 వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

**ii) ఈ ప్రశ్నలకు అంతర్గత వెసులుబాటు (Internal Choice) ఉంటుంది.** **4 × 4 = 16**

10. కొత్తగా ఏర్పడిన భారతదేశంలో వివిధ సంస్థానాలను విలీనం చేసే ప్రక్రియ ఒక సవాలుగా పరిణమించింది. వివరించండి.

**(లేదా)**

లోక్ అదాలత్ ప్రజలకు ఎలా ప్రయోజనకరంగా ఉంది?

11. యూరప్, ఆసియా మధ్య ప్రాంతాన్ని పశ్చిమ ఆసియా అంటారు. ఇదే ప్రాంతాన్ని మధ్యప్రాచ్యం అని కూడా అంటారు. అరబ్బులు, యూదుల మధ్య ఏర్పడిన ఘర్షణలను పశ్చిమ ఆసియా సంక్షోభమని అంటారు. ఇది ప్రధానంగా పాలస్తీనా ఆక్రమణకు సంబంధించింది. అరబ్బులు నివాసముంటున్న పాలస్తీనా రెండో ప్రపంచ యుద్ధానికి ముందు బ్రిటిష్ నియంత్రణలో ఉండేది. అక్కడ ఉండే జెరూసలేం యూదులు, క్రైస్తవులు, ముస్లింలందరికీ పవిత్ర స్థలం.

ప్ర. 'ప్రపంచంలో పశ్చిమ ఆసియా ఆందోళనకు కేంద్రమైంది'. వ్యాఖ్యానించండి.

**(లేదా)**

'పెద్ద ఆనకట్టలు నిర్మించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అలాగే నష్టాలు కూడా ఉన్నాయి'. దీనిపై మీ అభిప్రాయాలను తెలపండి.

12. భారతదేశంలో ప్రస్తుతం సంక్షేమ రాజ్యంలోని ఏయే అంశాలు అమల్లో ఉన్నాయి?

**(లేదా)**

విదేశీ చమురు కంపెనీలు నైజీరియాలో పర్యావరణాన్ని పట్టించుకోకుండా యథేచ్ఛగా చమురును వెలికితీయడం వల్ల తీరప్రాంత వాతావరణంలో అనేక సమస్యలు ఏర్పడ్డాయి. వీటి నివారణకు తగిన సూచనలు ఇవ్వండి.

www.eenadupratibha.net

**13.** కిందివాటిని ప్రపంచ పటంలో గుర్తించండి.

1) నైజర్ డెల్టా ఉన్న దేశం

2) వియత్‌మిన్ సమితి ఉండే దేశం

3) హిట్లర్ ఈ దేశానికి చెందినవాడు

4) ఫాసిజం ప్రారంభమైన దేశం

జ:




**(లేదా)**

ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం ఉన్న నాలుగు దేశాలను గుర్తించండి.

జ:




www.eenadupratibha.net

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మార్కులు: 10

సూచన: సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో A, B, C, D లలో ఒకదాన్ని రాయండి.

$20 \times \frac{1}{2} = 10$

## సెక్షన్ – IV

★ కింది పట్టికను పరిశీలించి 14, 15, 16, 17 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.

| కాలపట్టిక | |
|---|---|
| భారత జాతీయ కాంగ్రెస్ అఖండ విజయం సాధించింది | 1952, 1957, 1962 |
| రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ సంఘం నియామకం | 1953 |
| రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టం ఆమోదం | 1956 |
| భారత్ పాకిస్థాన్‌తో యుద్ధం | 1965 |
| అధికార భాషా చట్టం ఆమోదం | 1963 |
| భారతదేశ చరిత్రలో కీలకమైన ఎన్నికలు | 1967 |

**14.** అధికార భాషా చట్టాన్ని ఆమోదించినప్పుడు, హిందీకి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టిన రాష్ట్రం ( )

A) ఆంధ్రప్రదేశ్ B) కేరళ C) తమిళనాడు D) కర్ణాటక

**15.** 1967 ఎన్నికలు కీలకమైనవి ఎందుకంటే.... ( )

A) కాంగ్రెస్ పార్టీ తక్కువ ఆధిక్యంతో ఎన్నికైంది.

B) కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ స్థానాలు వచ్చాయి.

C) రాజకీయ పోటీతీరులో మార్పు వచ్చింది.

D) అన్నీ

**16.** 1956 రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఏర్పడిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు వరుసగా ( )

A) 14, 6 B) 10, 5 C) 13, 7 D) 12, 4

**17.** కాంగ్రెస్ పార్టీ ఏయే సంవత్సరాల్లో అఖండ విజయం సాధించింది? ( )

A) 1952, 1957, 1962, 1967 B) 1952, 1957, 1962

C) 1952, 1957 D) 1957, 1962

**18.** 20వ శతాబ్దాన్ని తీవ్ర సంచలనాల యుగంగా ఎవరు పేర్కొన్నారు? ( )

A) హిట్లర్ B) ముస్సోలినీ C) ఎరిక్ హాబ్స్‌బామ్ D) జె.ఎం. కీన్స్

**19.** కిందివాటిలో సరైంది గుర్తించండి. ( )

1. హిట్లర్ ఏర్పాటు చేసిన రహస్య పోలీసు బృందం గెస్టాపో.

2. ఎనేబ్లింగ్ యాక్ట్ ద్వారా జర్మనీలో నియంతృత్వం ఏర్పడింది.

A) రెండూ తప్పులే B) రెండూ సరైనవే C) 1 సరైంది D) 2 సరైంది

**20.** కిందివాటిలో ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకున్న దేశం ( )

A) రష్యా B) అమెరికా C) జర్మనీ D) ఏదీకాదు

www.eenadupratibha.net

**21.** జతపరచండి. ( )

1) సన్ యెట్-సెన్ — ఎ) లాంగ్ మార్చ్

2) మావోజెడాంగ్ — బి) నాకొక కల ఉంది

3) హోచిమన్ — సి) ఆధునిక చైనా నిర్మాత

4) లూథర్ కింగ్ — డి) వియత్నాం కమ్యూనిస్టు పార్టీ

A) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి B) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి

C) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ D) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి

**22.** చైనాలో భూసంస్కరణల వల్ల ఏ పరిస్థితులు ఏర్పడ్డాయి? ( )

A) రైతాంగ సంఘాలు ఏర్పడ్డాయి. B) మధ్యతరగతి రైతాంగం ఆధిపత్యంలోకి వచ్చింది.

C) A, B D) ఏదీకాదు

**23.** రాయల్ నౌకాదళ సైనికుల నిరసనకు కారణం ( )

A) భారత సైనికులకు నాసిరకం ఆహారం అందించడం. B) జీతాలు తక్కువగా ఇవ్వడం.

C) A, B D) ఏదీకాదు

**24.** స్వదేశీ సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడానికి కృషి చేసినవారు ( )

A) మహాత్మా గాంధీ B) జవహర్‌లాల్ నెహ్రూ

C) గోపాల కృష్ణ గోఖలే D) సర్దార్ వల్లభాయ్ పటేల్

**25.** లౌకిక రాజ్యంలోని విశిష్ట అంశం ( )

A) రాజ్య మతం B) మత స్వేచ్ఛ

C) మత రిజర్వేషన్లు D) మత విద్యాబోధన

**26.** ముసాయిదా రాజ్యాంగంలో ఉన్న అధికరణలు, షెడ్యూళ్లు వరుసగా ( )

A) 305, 8 B) 310, 8 C) 315, 8 D) 320, 8

**27.** రాజ్యాంగం ఎప్పుడు అమల్లోకి వచ్చింది? ( )

A) 1950 B) 1951 C) 1952 D) 1953

**28.** కిందివాటిలో 73, 74 రాజ్యాంగ సవరణలకు సంబంధించిన అంశం ( )

A) భూసంస్కరణలు B) స్థానిక స్వపరిపాలన

C) రాష్ట్రపతి పాలన D) వరకట్నం

**29.** పశ్చిమ్ బంగలో చేపట్టిన 'ఆపరేషన్ బర్గా' ఎవరికి సంబంధించింది? ( )

A) కౌలుదార్లు B) పెద్ద రైతులు

C) చిన్న రైతులు D) వ్యవసాయ కూలీలు

**30.** యు.ఎస్.ఎస్.ఆర్. లో ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడానికి 'గ్లాస్ నోస్త్', 'పెరిస్త్రోయికా'లను ప్రవేశపెట్టినవారు ( )

A) లెనిన్ B) స్టాలిన్ C) గోర్బచేవ్ D) పుతిన్

**31.** రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ అధిపతి ( )

A) రాష్ట్ర గవర్నర్ B) రాష్ట్ర ముఖ్యమంత్రి

C) సుప్రీంకోర్టు జడ్జి D) రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్

www.eenadupratibha.net

**32.** కిందివారిలో సమాచారాన్ని ఉచితంగా పొందేవారు ( )

A) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు B) మహిళలు

C) దారిద్ర్య రేఖలో ఉన్నవారు D) విద్యార్థులు

## పార్టు – B సమాధానాలు

**14-C; 15-D; 16-A; 17-B; 18-C; 19-B; 20-A; 21-D; 22-C ; 23-A; 24-D; 25-B; 26-C; 27-A; 28-B; 29-A; 30-C; 31-D; 32-A.**

**రచయిత: బొమ్మిడి నారాయణ రావు**

www.eenadupratibha.net
www.eenadupratibha.net